జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

కడప జిల్లాకు సవిత, అన్నమయ్యకు జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్/రాయచోటి : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులను ప్రభుత్వం నియమించింది. మంగళవారం రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాకు అనంతపురం జిల్లా పెనుగొండ ఎమ్మెల్యేగా గెలిచి కేబినెట్‌లో బెర్త్ దక్కించుకున్న రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత, అన్నమయ్య జిల్లాకు నంద్యాల జిల్లాకు చెందిన రోడ్డు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిలను నియమించింది. ఉభయ జిల్లాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన సూచనలను, నిధుల కేటాయింపుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఉద్దేశించి నియామకాలను చేసింది. చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తొలిసారి రాయచోటి ఎమ్మెల్యేగా గెలిచిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది.

ఏనుగుల స్వైర విహారం

- దాడిలో రైతు దుర్మరణం
- మామిడి తోటలో తిష్ట వేసిన ఏనుగుల గుంపు
- భయాందోళనల్లో ప్రజలు, రైతులు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

మామిడి తోటలో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

రైతు రాజారెడ్డి (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-పీలేరు

ఏనుగుల దాడిలో ఓ రైతు దుర్మరణం చెందిన సంఘటన పీలేరు పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. పీలేరు పట్టణానికి అత్యంత సమీపంలోని ఇందిరమ్మ కాలనీకి దగ్గరగా చోటు చేసుకున్న సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాకులారంపల్లి పంచాయతీ బందార్లపల్లికి చెందిన రైతు మోపిరెడ్డి రాజారెడ్డి (62) మంగళవారం ఉదయం తన ఆవులు తోలుకుని పొలం వద్దకు బయలుదేరి వెళ్లాడు. వర్షం కురుస్తుండడంతో తన వెంట తీసుకెళ్లిన గొడుగును తెరవడంతో సమీపంలోని పొదల్లో ఉన్న ఏగుల గుంపు రైతుపై దాడి చేశాయి. రైతు ప్రాణ భయంతో కేకలు పెట్టడంతో అక్కడికి దగ్గరలోని పొలంలో ఇల్లు కట్టుకుని ఉన్న మరో రైతు చూసి, ఊరి ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది, పీలేరు ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సుమారు 16 ఏనుగుల గుంపు ఘటనా స్థలానికి సమీపంలోని పీలేరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి మామిడి తోటలో సంచరిస్తున్నాయి. స్థానికులతో పాటు సమీప గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళనకు లోనవుతున్నారు. ఈ ఏనుగుల గుంపును అడవుల్లోకి ఎలా పంపాలన్న సందిగ్ధంలో స్థానిక అటవీ శాఖ అధికారులు ఆలోచనలో పడ్డారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు : ఏనుగుల దాడిలో రైతు రాజారెడ్డి మృతి చెందిన సమాచారం అందిన వెంటనే పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రైతు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఎస్‌పిలతో ఫోన్లో మాట్లాడి జరిగిన పరిస్థితిని వివరించి, తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే వెంట స్థానిక టిడిపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, పురం రామ్మూర్తి, వసంతాల రాజ ఉన్నారు. అటవీ శాఖ అధికారి జగన్నాథ్ సింగ్, చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి భరణి, తిరుపతి సిసిఎఫ్ సెల్వం, మదనపల్లి సబ్ డిఎఫ్ఒ శ్రీనివాసులు, పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు.

రైతు కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత : ఏనుగుల దాడిలో మృతి చెందిన రైతు చిన్న రాజారెడ్డి భార్య సరస్వతమ్మకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల పరిహారం చెక్కును డిఎఫ్ఒ జగన్నాథ్ సింగ్‌తో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల పరిహారం మంజూరైందని, తొలివిడతగా రూ.5 లక్షల చెక్కును అందజేశామని, త్వరలోనే మిగిలిన రూ.5 లక్షలను మృతుడి భార్య బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. జిల్లాల విభజన కారణంగా తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా సోలార్ ఫెన్సింగ్ ప్రాజెక్టు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాను ప్రాతిపదికగా తీసుకుని, జిల్లాలోని ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని త్వరలో జరగబోయే టిడిఎల్‌పి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతామన్నారు. ఏనుగులు తిష్ట వేయడం వల్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు యల్లెల రెడ్డప్పరెడ్డి మామిడి తోటకు అపార నష్టం వాటిల్లిందని, ఆయనకు పరిహారం లభించేలా చూడాలని ఎమ్మెల్యే డిఎఫ్ఒకు సూచించారు.

మృతి చెందిన రైతు భార్యకు రూ.5 లక్షల చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే నల్లారి

నేటి నుంచి 'ప్రయివేట్' మద్యం



కడపలో 139 , అన్నమయ్యలో 111 దుకాణాలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ప్రయివేటు మద్యం అందుబాటులోకి రానుంది. సోమవారం కడప జిల్లా పరిషత్ సమావేశ హాలులో 139, అన్నమయ్యలోని అజయ్ ఫంక్షన్ హాలులో 111 దుకాణాలకు కలెక్టర్ అధ్యక్షతన లక్కీడ్రా నిర్వహించిన సంగతి తెలిసిందే. లక్కీడ్రాలో పాల్గొన్న ప్రయివేటు వ్యాపారులు మద్యం దుకాణాలు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఉభయ జిల్లాల్లో నిర్వహించిన లక్కీడ్రాలో దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు దుకాణాల ఏర్పాట్లపై దృష్టి సారించారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో లక్కీడ్రా దక్కించుకున్న దరఖాస్తుదారులు చెల్లించిన రూ.2 లక్షలు, నాన్ రీఫండబుల్ దరఖాస్తు ఫీజు దగ్గర నుంచి రూ.55 లక్షలు, రూ.65 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజులను మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మండలాల కేటగిరీలుగా చెల్లించిన సంగతి తెలిసిందే. ఈలెక్కన ప్రభుత్వానికి 1.48 కోట్లు ఆదాయం లభించింది. నాన్ రీఫండబుల్ కింద రూ.64.18 కోట్లు, రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ కింద రూ.84 కోట్లు ఆదాయం సమకూరింది. మొదటి ఏడాదిలో ఆరు దఫాలుగా చెల్లింపుల్లో భాగంగా ఫస్ట్‌ఇన్‌స్టాల్మెంట్ కింద తాజాగా రూ.14 కోట్లు ఆదాయం లభించింది. ఈ నెల 16 నుంచి నూతన మద్యం పాలసీ అమలు చేయడంలో భాగంగా ఉభయ జిల్లాలోని ప్రయివేటు దుకాణదారుల దుకాణాల నిర్వహణకు ఎక్సైజ్‌శాఖ క్లియరెన్స్ ఇచ్చిన అనంతరం సరుకును దుకాణాలకు తరలించనున్నట్లు తెలుస్తోంది. బుధవారం సరుకు ఇండెంట్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సరుకు ఇండెంట్ల స్వీకరణ అనంతరం బుధవారం నుంచి ప్రయివేటు మద్యం దుకాణాలకు సరుకును తరలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం : ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - సంబేపల్లి (రాయచోటి)/చిన్నమండెం

రాయచోటి నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం, అంబేద్కర్ కాలనీలో మంత్రి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో నీటి సమస్య పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉండడంతో చాలా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి గ్రామంలో నూతనంగా బోరు వేసి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు, డ్రెయినేజీ కాలువలు, మంచినీటి సమస్య వీధిలైట్లు తదితర సమస్యలన్నీ పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ : చిన్నమండెం మండంలోని చిన్నమండెం, దేవగుడిపల్లి, కొత్తపల్లి, తూర్పుపల్లి గ్రామాలలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సిమెంటు రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి చేసేందుకు పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణ ప్రభావంతో ఈనెల 16న జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సూచన చేసిందని జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పపీడన ద్రోణి ప్రభావంతో అధికంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాలలో తగిన ప్రణాళికలతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేసుకోవాలని తెలిపారు. తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు వారి వారి పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలో ఇప్పటికే కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామన్నారు. వ్యవసాయ ఉద్యాన పాడి రైతులు అనుబంధ శాఖల అధికారుల సూచనలు, ముందస్తు హెచ్చరికలను పాటిస్తూ ఎక్కడ ప్రాణ ఆస్తి నష్టాలు లేకుండా జిల్లా యంత్రాంగంతో సహకరించాలిన్నారు. వర్షాలు తగ్గేవరకు మేత కోసం పశువులను నదులు చెరువులు గట్లకు తీసుకెళ్లకుండా ఇంటి వద్దనే ఉంచుకోవాలిన్నారు. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు కల్వర్టులు, బ్రిడ్జిలు, రహదారులు ముందుగానే పరిశీలించి ఎక్కడైనా తెగిపోయే అవకాశం ఉంటే అక్కడ తగు చర్యలు తీసుకోవాలిన్నారు. నీటి ప్రవాహం ఉన్నప్పుడు వాగులు వంకలు రోడ్లు, బ్రిడ్జిలు ఎవ్వరు దాటరాదు అని ఆయా ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ముఖ్యంగా రాజంపేట డివిజన్ ఎక్కువ ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. మదనపల్లిలో నాలుగు కాలనీలు కూడా ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించానారు. ప్రాజెక్టుల్లో నీటి మట్టాలను ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా కేంద్రానికి అందజేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈనెల 16న జిల్లా నందలి అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించినట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదు ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో వీరబల్లి, మట్లి రీచ్‌లకు ప్రభుత్వం నుంచి ఇంకా అనుమతులు రావాల్సి ఉందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు.

మదనపల్లె : తుపాన్ ప్రభావంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ తెలిపారు. మంగళ వారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపాన్ ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాగునీటి శుభ్రత విషయంలో చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్, నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నెం : 99899176247, 9490827676, 6303308475కి ఫిర్యాదు చేయచ్చని పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ సిఇఒగా ఓబులమ్మ



ప్రజాశక్తి-కడప ప్రతినిధి : జిల్లా పరిషత్ సిఇఒగా సి.ఓబులమ్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున అధికారులను బదిలీలు చేసిన సంగతి తెలిసిందే. జిల్లా పరిషత్ సిఇఒ సుధాకర్‌రెడ్డిని సత్యసాయి జిల్లా డిఎల్‌డిఒగా బదిలీ చేసింది. ఆయన స్థానంలో అనంతపురం జడ్‌పి సిఇఒ సి.ఓబులమ్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె రెండు వారాలుగా సిఇఒగా బాధ్యతలు స్వీకరించడానికి తటపటాయించడంతో సందేహాలు నెలకొన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సిఇఒ ఓబులమ్మ జడ్‌పి చైర్‌పర్సన్ శారదమ్మను కలిశారు. ఆమె వెంట మాజీ సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ సిఇఒ మైథిలి ఉన్నారు. జడ్‌పి వైస్ చైర్మన్ బాలయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు నాగిరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, నాగభూషణం సిఇఒను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'శాస్త్ర విజ్ఞాన రంగానికి మార్గదర్శి అబ్దుల్ కలాం'

మదనపల్లె : అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మానవతా విలువలకు ప్రతీకగా, దేశ శాస్త్ర విజ్ఞాన రంగానికి మార్గదర్శిగా అబ్దుల్ కలాం నిలిచారని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో అబ్దుల్ కలాం 93వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరంగానూ, విద్యావేత్తగా, అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్‌గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలన్నారు. రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవిలోనూ ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శనీయులుగా నిలిచారన్నారు. కలలను సాకారం చేసుకోమంటూ విద్యార్థి, యువత లోకాన్ని తట్టిలేపారన్నారు. అబ్దుల్ కలాం బాటలో విద్యార్థులు, యువత నడవాలని వారు సూచించారు. దేశవిదేశాల్లో భారతదేశ ఖ్యాతిని చాటిన మహనీయుడు కలాం అని వారు కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రారెడ్డి, రమేష్ కుమార్‌రెడ్డి, మదనపల్లె ఇన్‌ఛార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎంఎల్‌సి నరేష్ కుమార్‌రెడ్డి, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, రాయచోటి జడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, కోడూరు వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, జిల్లా పరిధిలోని కౌన్సిలర్లు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** భారతదేశ క్షిపణి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, టిడిపి నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం సమీపంలోని ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. 1998లో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజపేయి నేతృత్వంలో ఆపరేషన్ శక్తి పేరిట పోఖ్రాన్ అణుపరీక్షలను విజయవంతంగా నిర్వహించి భారతదేశం పూర్తిస్థాయి అణ్వస్త్ర దేశంగా మారడంలో ఆయన పాత్ర అమోఘ మైందన్నారు. నేటి శాస్త్రవేత్తలు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి, ఎస్.ఎం.రఫీ, మధుసూదన్‌రెడ్డి, షంషీర్, కంచర్ల మల్లికార్జున నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సహదేవ నాయుడు, నాగార్జున బాబు, సంగం శ్రీనివాసులు, గౌస్ అజాం, జీవి నాయుడు, బాలమాలి శేఖర్, మల్లికార్జున, ఎన్ఎల్ఎఫ్ ఫౌండేషన్ లతీఫ్ పాల్గొన్నారు. **చైతన్య సంస్థలో కలాం జయంతి వేడుకలు...:** పట్టణంలోని దేవత నగర్‌లోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామ జ్యోతి సొసైటీ బి.సుభద్రమ్మ, ఎంపీ ఆనందన్, కోశాధికారి పట్నం గిరిజమ్మాల్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు, జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి, ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు, చిన్నారులు అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆనందన్ మాట్లాడుతూ పేపర్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించి భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేటి తరానికి స్ఫూర్తన్నారు. కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలను చిన్నారులు పాటలు మరియు ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. **లక్కిరెడ్డిపల్లి :** భారతీయ శాస్త్ర సాంకేతికానికి వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం అని టిడిపి రాజంపేట పార్లమెంట్ డాక్టర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫ నాయక్ పేర్కొన్నారు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు పవన్ రవీంద్ర పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మండల పరిషత్ నిధులు : ఎంపిపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

మండల పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ప్రజల సామూహిక సమస్యల పరిష్కారానికి మండల పరిషత్ నిధులు ఖర్చు చేస్తామని ఎంపిపి కంభం సతీష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పీలేరు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తమ పరిధిలోని సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. కాకులారంపల్లి సర్పంచ్ హరిణి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి పైప్ లైను ఏర్పాటు చేయాలన్నారు. ఆ నీటిని పంపు చేయడానికి తగిన సామర్థ్యం గల కొత్త విద్యుత్ మోటారు అవసరం ఉందని కోరారు. గూడరేవుపల్లి పంచాయతీ సర్పంచ్ దండు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలోను మోటర్లు మరమ్మతులకు గురయ్యాయని, వాటి స్థానంలో కొత్త మోటర్లు ఏర్పాటు చేస్తే ప్రజలకు నీరు సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎర్రగుంటపల్లి ఎంపిటిసి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ తిరుపతి రోడ్డు నుంచి కురవపల్లి, బసిరెడ్డిగారిపల్లి, చక్కెర వాండ్లపల్లి మీదుగా పులిచెర్ల రోడ్డు, తిరుపతి రోడ్డు నుంచి ముడుపుల వేములవారిపల్లి, దేవాండ్లపల్లి, ఎర్రగుంటపల్లి మీదుగా చిత్తూరు రోడ్డుకు ఉన్న తారు రోడ్డు గోతులు పడి పాదచారులకు వాహనదారులకు ఇబ్బందిగా మారిందని వాటికి మరమ్మతులు చేయించాల్సి ఉందని పేర్కొన్నారు. పీలేరు ఎంపిటిసి రోష్ని మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌కు ఎగువన ఉన్న ఆర్టీసీ నల్లగుట్ట, ఎస్.కె.డి.నగర్ ప్రాంతాల్లోని సిమెంట్ రోడ్లు దెబ్బతిన్నాయని, అలాగే మురుగునీటి కాలువలు కూడా దెబ్బతిని మురుగునీరు రోడ్లపైకి వచ్చి, గుంటల్లో నిలువండి కంపు కొడుతోందని, రోడ్లు, మురుగునీటి కాలు వల్ల మరమ్మతుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఎంపిటిసిలు జోహార్ బాష, కంభం నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణం లో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. జగనన్న కాలనీలో రోడ్ల సమస్య కూడా ఉందని వాటి నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. హౌసింగ్ ఎఇ మాట్లాడుతూ కాలనీ ఇండ్ల నిర్మాణాలను 2025 మార్చి 31 లోగా పూర్తి చేసుకోవాలని, లేదంటే ఆ పథకంలో మంజూరైన ఇండ్లు రద్దవుతాయని చెప్పారు. సమావేశంలో ఎంపిడిఒ శివకుమార్, పిఆర్ డిఇఇ మధుసూదన్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎండి షఫీ, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

వంద రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం : ఎంపీ

ప్రజాశక్తి - రాయచోటి

మద్యం ఆదాయంపై ఉన్న దృష్టి సూపర్ సిక్స్ పథకాల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేకపోవడం దురదృష్టకరమని, వంద రోజులు పూర్తి చేసుకున్న అభివృద్ధి శూన్యమని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో విలేరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచితంగా ఇసుక ఎక్కడా లభించడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని, ఇప్పుడు అదికూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక ధర రెండింతలు పెరిగిందన్నారు. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలికి ఇప్పుడు ప్రజలను మోసాగిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అన్నమయ్య జిల్లాను సమిష్టి కృషితో ఆదర్శంగా నిలుపుతామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలవుతున్నా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించడం లేదని వాపోయారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం కన్నా అధికంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తామని బూటకపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుని ప్రజలను మోసగిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలు విని తాము మోసపోయామని, ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు అందేవని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారన్నారు. అప్పట్లో ఇసుక, మద్యంపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఇసుక ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. అందుబాటులో ఇసుక లేక గృహ నిర్మాణ దారులు, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు కూటమి నేతలు సిండికేట్‌గా ఏర్పడి మద్యం అమ్మకాలను అధిక రేట్లకు అమ్మడానికి సిద్ధమవుచున్నారన్నారు. డైవెర్షన్ రాజకీయాలు చంద్రబాబుకే చెల్లు అని విమర్శించారు. విజయవాడ వరదలు, సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో వచ్చిన వ్యతిరేకతపై ప్రజల దృష్టి మరల్చేందుకు లడ్డూ అంశాన్ని దుష్ప్రచారం చేశారన్నారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రజలే రోడ్లపైకి వచ్చి నిలదీసే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజల పక్షాన నిలబడేది వైసిపి అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రారెడ్డి, రమేష్ కుమార్‌రెడ్డి, మదనపల్లి ఇన్‌ఛార్జి మాజీ మిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, విష్ణువర్ధన్ రెడ్డి, జడ్‌పిటిసి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

'మిట్స్'లో విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ప్రొఫెషనల్ టాక్ ఆన్ గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్స్‌పై నిర్వహించిన ఈ కార్యకమానికి రిసోర్సు పర్సన్ గా డాక్టర్ వెంకట కోటేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ హెడ్ (సివిల్ ఇంజినీరింగ్) వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, హైదరాబాద్ పాల్గొన్నారని తెలిపారు. కార్యకమంలో ఆయన మాట్లాడుతూ నేల మెరుగుదల అనేది సాధారణంగా పేలవమైన నేల పరిస్థితులను మెరుగుపరచడానికి యాంత్రిక మార్గాలను ఉపయోగించడం అని, నేల మెరుగుదల పద్ధతులు మట్టి ద్రవ్యరాశి యొక్క ఇంజినీరింగ్ లక్షణాలను మెరుగుపరుస్తాయన్నారు. ఇది ప్రాజెక్ట్ పనితీరు అవసరాలకు అనుగుణంగా చికిత్స చేయబడుతుంది. నేల మెరుగుదలకు సాధారణ కారణాలు, బేరింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సాంద్రత పెంచడవం, స్థావరాలు, పారగమ్యతను నియంత్రించడం, ద్రవీకరణను తగ్గించడము, వాలు స్థిరత్వాన్ని పెంచడము వంటివి ముఖ్యమన్నారు. కార్యకమంలో విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్, సుధీర్, అనిత పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న ఎఒ మల్లిక

వ్యవసాయంలో మెలకువలు పాటించాలి : ఎఒ

ప్రజాశక్తి-పుల్లంపేట

వ్యవసాయంలో రైతులు మెలకువలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మల్లిక పేర్కొన్నారు. మంగళవారం కొర్లకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పొలం పిలుస్తోంది ప్రాముఖ్యత వ్యవసాయాన్ని విస్తరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్ర సమస్యలపై పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడి, అధిక ఉత్పత్తి, నికర ఆదాయం దిశగా ప్రోత్సహిస్తామని అన్నారు. ద్రవామృతం తయారీ విధానం, ప్రాముఖ్యత గురించి రైతు వెంకటసుబ్బయ్య పొలంలో తయారుచేసి రైతులకు వివరించారు. క్షేత్రస్థాయిలో వరి, ఉలవలు, నువ్వులు పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పంటలకు ఎరువులను సకాలంలో అందించాలని తద్వారా సరైన దిగుబడి వస్తుందని రైతులకు సూచించారు. గ్రామ ఉద్యాన సహాయకులు మాట్లాడుతూ మామిడి, పసుపు, అరిటి ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేశారు. పశుసంవర్ధక అధికారి మాట్లాడుతూ పశువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇన్సూరెన్స్ పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిఎం పుల్లయ్య, విహెచ్ ఎ.భావన, పశు వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇఒపిఆర్‌డిగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గాలివీడు

మండల ఇఒపిఆర్‌డిగా కావలి శ్రీనివాసులు మంగళవారం బాధ్య తలు స్వీకరించారు. చిన్నమండెం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయ న తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న శేఖర్ నాయక్ చిన్నమండెంకు బదిలీ అ య్యారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉం డి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. పంచాయతీ కార్య దర్శులు, పంచాయతీ సర్పంచ్‌లకు అందు బాటులో ఉండి వారి సహకా రంతో గ్రామీ ణాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-గాలివీడు

చికెన్‌ను నిర్దేశించిన ధర కన్నా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామక్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం అధిక ధరకు చికెన్ అమ్ముతున్నారనే సమాచారంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులను పిలి పించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. కిలో కోడి మాంసంపై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలుచేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ప్రతి రోజూ నిర్దేశించిన ధరలకే విక్రయాలు చేయాలని సూచించారు.

గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక బాధ్యత

ప్రజాశక్తి-కలికిరి

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక పాత్ర అని ఎంపిడిఒ భానుమూర్తిరావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఉప సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిపాలన, పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండటం వంటి కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఉలవ పంట

వర్షాలతో మొలకెత్తని ఉలవ

-ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

అధిక వర్షాల కారణంగా ప్రత్యామ్నాయ ఉలవ పంట మొలకెత్తక పోవడం అన్న దాతలను ఆందోళనకు గురిచేస్తోంది. మండలంలో వందలాది ఎకరాల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఉలవ పంటను సాగు చేశారు. అల్ప పీడనం కారణంగా మండలంలో విస్తారంగా వర్షాలు కురు స్తున్నాయి. రైతులు వేసిన ఉలవలు మొలకెత్తలేదు. రెండేళ్లుగా సకాలంలో వర్షాలు కురవకపో వడంతో ప్రత్యామ్నాయ పంటగా ఉలవలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది సైతం వ్యవసాయశాఖ అధికారులు సబ్సిడీ ద్వారా రైతులకు ఉల వలను పంపిణీ చేశారు. కొం డంత ఆశతో రైతులు భూమిలో ఉలవలు విత్తారు. ఉలవపంటకు సాధారణ వర్ష పాతం సరిగ్గా సరిపోతుంది. అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు నమోదు కావడంతో మండలంలో విత్తిన ఉలవలు మొల కెత్తలేదు. ఒకసారి అతివృష్టి, మరోసారి అనావృష్టితో రైతన్నలు తీవ్రంగా నష్టపో తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రైతులకు పెట్టుబడి సాయం అందజేసి, బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

రాజశ్రీ గౌరవ మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, రాజంపేట

జి.ఓ.పి.నెం.8/2024

1. కొండేటి రవి, తండ్రి లేట్ కొండేటి జయరామయ్య, వయస్సు 45 సం॥లు, హిందూ, వ్యవసాయం,
2. కొండేటి పూర్ణ చంద్, తండ్రి లేట్ కొండేటి భాస్కర్, మైనర్, వయస్సు 17 సం॥లు, స్టూడెంటు, బి.టెక్., 1వ సంవత్సరం,
3. కొండేటి పూజిత, తండ్రి లేట్ కొండేటి భాస్కర్, మైనర్, వయస్సు 16 సం॥లు, స్టూడెంటు, ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం,
4. కొండేటి రోహిత, తండ్రి లేట్ కొండేటి భాస్కర్, మైనర్, వయస్సు 13 సం॥లు, స్టూడెంటు, 8వ తరగతి,
5. కొండేటి గీతిష్, తండ్రి లేట్ కొండేటి భాస్కర్, మైనర్, వయస్సు 8 సం॥లు, స్టూడెంటు, 3వ తరగతి,

పై అందరు నివాసం డోర్ నెం.5-76, ఎగువరెడ్డిపల్లి గ్రామం, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్స్

Vs

నిల్. ...రెస్పాండెంట్స్

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, పై పేర్లు గల పిటిషనర్స్ నెం. 2 నుండి 5 కోర్టులో పై దావాను దాఖలు చేసి వారికి మొదటి పిటిషనర్ను గార్డియన్‌గా నియామకం చేయుటకు అనుమతి కోరితూ పై పిటిషన్ను పై కోర్టు నందు దాఖలు చేయగా, రాజశ్రీ కోర్టు వారు పై నెంబ రు గల పిటిషన్ను 25-10-2024వ తేదికి వాయిదా వేసి నారు. కావున పై పిటిషన్లో ఎవ్వరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు నందు 25-10-2024వ తేదిన ఉదయం 10.30 గం॥లకు స్వతహాగా కానీ, ఖుద్దున వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో కోర్టు వారు పైన తెలిపిన పిటిషనర్లకు అనుకూలముగా తీర్పు ఇవ్వబడును..

//కోర్టు ఉత్తర్వు మేరకు//

జూలా పుల్లయ్య, బి.ఏ., బి.యల్.,
న్యాయవాది,
కడప. సెల్ నెం.9866873292.

నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళ వారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు 16న ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటించారు. ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని తెలిపారు.

పల్లెపండుగతో గ్రామీణాభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుల్లంపేట

పల్లెపండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి యువనాయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డితో కలిసి ఓబులవారిపల్లి మండల పరిధిలోని పున్నాటి వారిపల్లి, జె.వడ్డేపల్లి పున్నాటివారిపల్లి అరుంధతివాడ, జీవిపురం, నూకనపల్లి, పుల్లంపేట మండలంలోని రంగంపల్లి గ్రామాలలో రూ.82 లక్షల వ్యయంతో 1750 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామాలకు కూడా నూతన వైభవం తీసుకొస్తున్నామని అన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిన కూడా అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ఘనత సిఎం చంద్రబా బుదని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, గ్రామాలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేయడం జరుగ ుతుందని తెలిపారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ జయశ్రీ, పంచా యతీ కార్య దర్శి వేమయ్య, విఆర్ఒ ధనమ్మ, మండల జనసేన నాయ కుడు పసుపులేటి వెంకటరమణ, వెంకటసుబ్బారెడ్డి, ధర్మారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న శ్రీధర్, సాయివికాస్‌రెడ్డి

నేడు రామాపురంలో ..

రామాపురం: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేపడుతున్నట్లు టిడిపి మండల నాయకులు తెలిపారు. ఉదయం10 గంటలకు నల్లగుట్టపల్లి పంచాయతీలోని కెజిబివి పాఠశాలకు వెళ్ళు దారిలో , 10.30 గంటలకు సరస్వతిపల్లి దళితవాడకు వెళ్లే దారిలో, 11 గంటలకు రాచపల్లి పంచాయతీలో మూడు సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరవుతున్నట్లు తెలిపారు.

ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన పూర్తి చేయాలి

- హెచ్‌ఎన్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర

మాట్లాడుతున్న హెచ్‌ఎన్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన రికార్డులు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన వచ్చే వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్‌ఎన్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర ఆదేశించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఫ్రీహోల్డ్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష చేశారు. ఇప్పటి వరకు 100 శాతం క్షేత్ర స్థాయిలో భూముల పరిశీలన పూర్తయిందని 80 శాతం రికార్డుల వెరిఫికేషన్ జరిగిందని మిగిలిన వర్క్ కూడా త్వరగా పూర్తి చేయాలని వీఆర్వోలు, సర్వేయర్లను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీ డనం వలన వచ్చే వర్షాలు మూడు రోజుల పాటు అందరూ ప్రజలకు అందు బాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎలాంటి నష్టం జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఉపేందర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమయానికి ఏమి జరిగినా వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తాహశీల్దార్ మహమ్మద్ అన్సారీ, ఆర్ఐ వీరాంజనేయులు, విఆర్ఒలు పాల్గొన్నారు.

వర్షాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల

ప్రజాశక్తి-కలికిరి

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వివిధ పంటలలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల రైతులకు సూచించారు.ప్రస్తుతం తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్రంలో దాదాపు అన్ని చోట్ల వర్షాలు వస్తున్నాయని, ఈ వర్షాలు ఈ నెల 17 వ తేదీ వరకు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా రైతాంగం జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు తగ్గేవరకు వరి, వేరుశనగ పంట కోయరాదని, అన్ని పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు వీలైనంత త్వరగా బయటకు తీసివేయాలని సూచించారు. వేరుశనగలో నూతన రకమైన విశిష్ట కోతకు వచ్చిన తర్వాత అలాగే ఉంటే మొలకలు వస్తాయని, కాబట్టి మొక్కలు పెరికి తడవని చోట ఆరవేసుకోవాలని సూచిం చారు. వరి ప్రస్తుతం వెన్ను, గింజ గట్టి పడే దశలో ఉన్నందున వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు వెన్ను దశలో మానిపండు తెగులు ఆశించడానికి అవ కాశం ఉం టుందన్నారు. గింజ గట్టిపడే దశ నుంచి కోత దశ వరకు చేను పడి పోకుండా ఉండి, నిద్రావస్థ కలిగిన రకాలలో నష్టం తక్కువగా ఉంటుం దని తెలిపారు. నిద్రావస్థ లేనటువంటి బిపిటి 5204 వంటి రకాలు నీట ముని గితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుందని, నిద్రావస్థ ఉన్నర కాలలో కూడా చేను పడిపోయి వారం రోజులకన్నా ఎక్కువగా నీట మునిగి నట్లయితే గింజలలో నిద్రావస్థ తొలిగి చేనుపైనే మొలకవచ్చే అవకాశం ఉంద న్నారు. ప్రస్తుతం వర్షాలకు టమోటాలో బాక్టీరియ మచ్చ తెగులు ఆశించి ఎక్కువ నష్టపరుస్తుందని తెలిపారు. బాక్టీరియ మచ్చ తెగులు ఆశించినప్పుడు ఆకుపై భాగం పసుపు రంగుకు మారుతుందని తరువాత నల్లటి మచ్చలు, కాయల మీద లేత దశలో నల్లటి ఉబెత్తు మచ్చలు ఏర్పడతాయని అన్నారు. రైతుల అప్రమత్తంగా అంటే పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

రైతులకు సూచనలు ఇస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

- పోలీసు బందోబస్తు ఏర్పాటు

పంచాయతీ నిధులపై రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎల్‌పిఒ మస్తాన్‌వలి

ప్రజాశక్తి-వీరబల్లి

పోలీసు బందోబస్తు నడుమ సానిపాయి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై మంగళవారం డిఎల్‌పిఒ మస్తాన్ వలి విచారణ చేపట్టారు. పంచాయతీ నిధుల దుర్వినియోగం పై పనులు చేయకుండా సర్పంచ్ స్వాహా చేశారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో వారి, డిపిఒ ఆదేశానుసారం విచారణకు డిఎల్‌పిఒను పంపారు. ఘర్షణ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా రాయచోటి రూరల్ సిఐ వరప్రసాద్ ప్రత్యేక బలగాలతో సానిపాయి సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించారు. అనంతరం డిఎల్‌పిఒ మస్తాన్‌వలి ఫిర్యాదు దారుడైన నేతి రమేష్‌ను, సర్పంచ్ ఆంజనేయులు సమక్షంలో రికార్డులు తనిఖీ చేసి వారి వాంగ్మూలన్నీ నమోదు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలని డిఎల్‌పిఒను ఫిర్యాదుదారుడు రమేష్ కోరారు. డిఎల్‌పిఒ మాట్లా డుతూ ప్రస్తుతం రికార్డుల మేరకు చూసామని ఆన్ లైన్ ఉన్న వివరాలు తీసు కొని విచారించి సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు.

పనులు చేయకుండా రూపాయి కూడా డ్రా చేయలేదు : సర్పంచ్

గ్రామాల్లో పనులు చేయకుండా రూపాయి కూడా డ్రా చేయలేదని సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు అన్నారు. కొందరు అనవసరంగా లేనిపోని నిందలు వేసి తనపై బురద చల్లాలని చూస్తున్నారని చెప్పారు. రికార్డులు లేకుండా పనులు లేకుండా బిల్లులు చేసిన ప్రసక్తే లేదన్నారు. అధికారులపై కూడా లేనిపోని నిందలు వేయడం సరికాదన్నారు. సానిపాయి అభివృద్ధికి తనశాయ శక్తుల కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఫిర్యాదులు చేయడంతో పాటు బందోబస్తు ఏర్పాటు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు.

నష్టపోయిన పంట వివరాలు నమోదు : జెడి

ప్రజాశక్తి-నందలూరు

నష్టపోయిన పంట వివరములను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపడం జరుగుతుందని, రైతులకు తగిన సహాయం ప్రభుత్వం నుంచి అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ చంద్రానాయక్ తెలిపారు. మండలంలోని పాటూరు, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో అధిక వర్షాలకు దెబ్బ తిన్న వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలంలో నిలిచిన వంటి నీటిని ప్రత్యేక కాలువల ద్వారా బయటకి పంపించాలన్నారు. కింద పడిన వరిని కట్టలుగా కట్టాలని తెలిపారు. కోసిన వరి కుప్పలపైన ఉప్పు ద్రావణం పిచికారి చేయాలన్నారు.వరి కోతలను వర్షం తగ్గిన తర్వాత మాత్రమే చేపట్టాలని సూచించారు.రైతులకు వర్షాలు పడినపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముందుగా సాగు చేయడం వంటి విషయాలని రైతులకు సూచించారు. ఏవైనా రైతులకు సమస్యలు ఉంటే ఆ గ్రామంలోనే ఉన్న రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని కలవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున, గ్రామ వ్యవసాయ సహాయకులు షణ్ముఖ శ్రీనివాస్, పుష్పాంజలి, సాయి ప్రియ, శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లు అరికట్టాలని డిఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-మదనపల్లి

ఆన్‌లైన్ బెట్టింగులు అరికట్టాలని మదనపల్లి డిఎఎస్‌పి కొండయ్య నాయుడుకి మదనపల్లి డివిజన్ మాజీ సైనిక సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ నాయుడు తెలిపారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ బెట్టింగులు గ్రామీణ ప్రాంతము పట్టణ ప్రాంతం అనే తేడా లేకుండా విస్తరిస్తున్నాయని క్రికెట్, గుర్రపు స్వారీ, పేకాట, ఫుట్‌బాల వంటి క్రీడల్లోనూ ఆన్‌లైన్ జూదం విస్తరించి యువత అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. యువత, నిరుద్యోగులు, చిన్నపాటి ఉద్యోగాలు చేస్తున్నటువంటి వారు ఆన్‌లైన్ బెట్టింగ్ అలవాటు పడి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ వ్యవస్థ పై కఠిన చర్యలు అమలుపరిచి వీటిని అరికట్టాలని డిఎస్‌పిని కోరారు. కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ సహజీవన్ బాబు,మదనపల్లి మాజీ సైనిక సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ వెంకట్ స్వామి , రమేష్ నాయుడు, బద్రి, సద్దల చక్రపాణి, భాస్కర్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : వాలంటీర్లు

ప్రజాశక్తి-నందలూరు

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాగా పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వాలంటీర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ నందలూరు వారు మంగళవారం ఎంపిడిఒ సుజాతమ్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తామని, 10వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకా జీతాలు కానీ ఉద్యోగ భద్రత గానీ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రావాల్సిన పెండింగ్‌లో ఉన్న జీతాలను, రూ.10వేలు గౌరవ వేతనాన్ని తక్షణమే మంజూరు చేసి వాలంటీర్లను ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.10వేలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పారని అన్నారు. నాలుగు నెలలు జీతాలు అందక పోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఎంపిడిఒ సుజాత మాట్లాడుతూ వినతి పత్రాన్ని పై అధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు సాయి కృష్ణ , సుబ్రమణ్యం రెడ్డి, కమాల్, సుధీర్ ,సునీల్, సుధా అబ్దుల్ రెహమాన్, మహిళా వాలంటీర్లు సుధారాణి, పావని నూతన ,ఉమామహేశ్వరి మాణిక్యమ్మ, జ్యోతి ,సుజితపాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతి పత్రం అందిస్తున్న వాలంటీర్లు

గంధోత్సవం నిర్వహిస్తున్న మహమ్మద్ ముఖ్తార్‌షా

వైభవంగా గంధోత్సవం

ప్రజాశక్తి-ములకలచెరువు

పిటిఎం మండలంలోని మద్దయ్యగారిపల్లి లోని ఆస్తాన-ఖాని-ఖా-యే ఫైజానే హాషిమి ఆశ్రమంలో మంగళవారం ముహమ్మద్ ముఖ్తార్‌షా ఆధ్వర్యంలో గంధోత్సవం నిర్వహించారు. మొదట హజ్రత్ మహబూబ్ బె సుబహాని వారి జెండాను ఫకీరుల పూల చాదర్‌తో అలంకరించి గంధోత్సవం నిర్వహించారు. ప్రత్యేక చదివింపులు నిర్వహించారు. ముహమ్మద్ ముక్తార్ షా ఖాద్రి ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు హజ్రత్ మహబూబెసుబహాని నడిచి చూపిన మార్గంలో నడవాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు గంధోత్సవంలో పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

సతీష్ కుమార్

లక్కిరెడ్డిపల్లి పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సతీష్ కుమార్(36) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. రాయచోటి మండలం సిబ్యాల గ్రామానికి చెందిన మృతుడు సతీష్ కుమార్ లక్కిరెడ్డిపల్లి పోలీసు స్టేషన్లో విధులు నిర్వహి స్తూ ఈనెల 10వ తేదీన విధులు పూరి చేసుకుని రాత్రి ద్వి చక్రవాహణంలో రాయచోటికి వెళుతుండగా రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడ్డాడని తెలిపారు. తలకు గాయం కావడంతో వెంటనే తిరుపతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. మృతుడి కుటుంబానికి సిఐ వెంకట కొండారెడ్డి, ఎస్ఐ రవీంద్రబాబు, పోలీసు సిబ్బంది సం తాపం తెలిపారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సిఐ తెలిపారు.

బాధిత విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్‌రెడ్డి

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే రూ.లక్ష ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పీలేరు : ప్రమాదవశాత్తు అంగవైకల్యం పొందిన ఇంజినీరింగ్ విద్యార్థికి పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. పీలేరు మండలం, బాలవారిపల్లి పంచాయతీ, తూగుంటపల్లికి చెందిన కృష్ణయ్య, భారతీల ఏకైక కుమారుడు దేవేంద్ర ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థి తమ పొలం దగ్గర విద్యుత్ తీగలు చుట్టుకుని ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనతో ఆ విద్యార్థి రెండు చేతులు, కుడికాలు కోల్పోయాడు. దీంతో ఆ విద్యార్థికి కృత్రిమ అవయవాలు సమకూర్చుకునేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక బాధపడు తున్నాడని తెలిసి, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్ రెడ్డి మంగళవారం బాధితుడి ఇంటికి వెళ్లి తన వంతు సహాయంగా లక్ష రూపాయలకు ఆర్థిక అందించారు. కార్యక్రమంలో బాలవారి పల్లికి చెందిన వెంకటరమణారెడ్డి, వెంకటరమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరాటేతో మానసిక దృఢత్వం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కరాటే అభ్యాసన ద్వారా శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందనే విషయాన్ని నేటి యువత గ్రహించాలని విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు పేర్కొన్నారు. ఒకినావా గొజిరియోడూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ అనం తన్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ కరాటే మాస్టర్ల దినోత్సవం మంగళవారం మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు ముఖ్య అతిథిగా హాజరు కాగా కరాటే విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కరాటే అభి వృద్ధి కోసం మహాగురు సోకే సార్ అనంతన్ చేస్తున్న క ృషిని కొనియాడారు. ప్రభుత్వం కరాటే మాస్టర్లకు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు టి.మహేశ్వర్, షేక్ మిస్బా, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఘాట్ రోడ్డులో పడివున్న బాధితుడిని ఆస్పత్రికి తరలిస్తున్న ఆజామ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని గువ్వలచెరువు ఘాట్‌లో ద్విచక్ర వాహనంపై వెళుతూ అదుపు తప్పి కిందపడడంతో షేక్ కరీంసాహెబ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి బంధువుల వివరాల మేరకు.. మండలంలో రెండు రోజులుగా కురిసిన వర్షానికి గువ్వలచెరువు ఘాట్‌లోని జలపాతం చూసేందుకు షేక్ కరీం సాహెబ్ ద్విచక్రవాహనంపై వెళ్లాడని చెప్పారు. జలపాతాన్ని చూసి వస్తుండగా మార్గ మధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. టిడిపి యువనాయకుడు ఆజామ్ సొంత పనిపై కడపకు వెళుతూ గాయపడిన బాధితుడిని చూచి తన వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పిం చారు. ప్రాణపాయస్థితిలో ఉన్న షేక్ కరీంసాహెబ్‌ను కాపాడిన ఆజామ్‌ను గ్రామస్తులు అభినందించారు.

రోడ్డుపై అకస్మాత్తుగా పడిపోయిన యువకుడు

- ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని కమలాపురం కొత్తపేటకు చెందిన ప్రసాద్ అనే యువకుడు మంగళవారం ప్రభుత్వాసుపత్రి సమీపంలోని మదీనా దుకా ణం వద్ద రహదారిపై వెళుతూ ఆకస్మాత్తుగా రోడ్డుపై పడిపోయాడు. స్థానికులు గుర్తించి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఆ యువకుడికి వాంతులతో పాటు నోటి నుంచి నురగ రావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడా.. లేదా, ఏదైనా విషపురుగు కరిచిందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. అపస్మారక స్థితిలో ఉన్న ఆ యువకుడు నోరు తెరిచి మాట్లాడక పోవడంతో పూర్తి వివరాలు తెలియరాలేదు. బాధితుడు స్థానిక సింధూరి హోటల్‌లో పనిచే స్తున్నట్లు స్థానికులు తెలిపారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.